TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com అనునిత్యం అక్షరసత్యం

సంపుటి: 03 సంచిక: 29 బుధవారం 16 ఏప్రిల్ 2025 ఎడిటర్: సీతార్ల సురేష్ పేజీలు: 8

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

# నేడు తెలుగు నాటకరంగ దినోత్సవం

### -సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి





**జనం వెలుగు:-** తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 16న నిర్వహిస్తారు. ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవంగా నిర్ణయించడం జరిగింది. నాటక ప్రదర్శనతోపాటు నాటకానికి సంబంధించిన అనేక అంశాలపై సదస్సులు జరగాలని, నాటక కళాకారుల జయంతులను వర్ధంతులను నిర్వహించడం ద్వారా ప్రజల్లో నాటక కళ పట్ల ఉత్సాహం, విలువలు పెరుగుతాయని, వీటన్నింటిని సమతుల్యం చేసేలా ఉండేందుకు నాటకరంగ దినోత్సవాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలుగు నాటక కళాకారులు భావించారు. అయితే, ఏ రోజును నాటకరంగం దినోత్సవంగా చేయాలన్న అంశంపై అనేక చర్చలు జరిగాయి. అనేకమంది అనేక పేర్లు, తేదీలు సూచించారు. దీనికి 2000వ సంవత్సరంలో బీజం పడింది. 2000వ సంవత్సరంలో కొంతమంది యువనాటక కళకారులతో కలిసి డా. పెద్ది రామారావు ఆధ్వర్యంలో యవనిక త్రైమాసిక నాటకరంగ పత్రిక ప్రారంభమయింది. నాలుగేళ్లపాటు నడిచిన ఈ పత్రికలో ప్రపంచ, భారతీయ, తెలుగు నాటకరంగాలకు సంబంధించి నాటక ముఖ్యులు, ఔత్సాహికులు రాసిన అనేక వ్యాసాలను యవనిక ప్రచురించడంతోపాటు నాటకరంగ కార్యక్రమాలు, నాటకోత్సవాలను కూడా నిర్వహించింది. నాటకరంగాన్ని మరింత పటిష్టపరచడంకోసం ఇతర దేశాల, రాష్ట్రాల నాటకరంగానికి ఉన్నట్లుగా తెలుగు నాటకరంగానికి కూడా ఒక దినోత్సవం ఉంటే బాగుంటుందని భావించి, "ఏప్రిల్ 16 తెలుగు నాటక దినోత్సవం" శీర్షికతో 2000 ఏప్రిల్-జూన్ ప్రత్యేక యవనిక సంచికను ప్రచురించింది. యవనిక ఆలోచనకు "ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారుల ఐక్య వేదిక" సహకారం తోడైంది. తెలుగు నాటక కళాకారులంతా నాటకరంగ దినోత్సవ ఏర్పాటుపై ఏకాభిప్రాయానికి వచ్చారు. 19వ శతాబ్దంలో అనువాద నాటకాలకు అధిక ప్రాధాన్యమున్న సమయంలో ప్రదర్శనలను దృష్టిలో ఉంచుకొని కందుకూరి వ్యవహార ధర్మబోధిని అనే నాటకం రాసి, షేక్స్పియర్ రాసిన కామెడీ ఆఫ్ ఎర్రర్స్ అనే అంగ్ల నాటకాన్ని చమత్కార రత్నావళి పేరుతో 1880లో అనువదించి తన విద్యార్థుల చేత ప్రదర్శింపచేశాడు. అంతేకాకుండా తెలుగు నాటకరంగంలో తొలి నాటక సమాజాన్ని కూడా వీరేశలింగమే స్థాపించాడు. ఆధునిక తెలుగు నాటకరంగానికి విశిష్ట సేవలను అందించిన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని నాటక సంస్థలు 2001 నుండి తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపాయి. ఈ క్రమంలో డా. కె.వి. రమణాచారి ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళగా, కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని తెలుగు నాటకరంగ దినోత్సవంగా ప్రకటిస్తూ 2007 మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. విడుదలచేసింది. 2007, ఏప్రిల్ 16న తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా తెలుగు నాటకరంగ దినోత్సవం జరుపబడింది. వివిధ సంస్థల ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా అనేక ప్రాంతాల్లో నాటక ప్రదర్శనలు, సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తారు. తెలుగు నాటకరంగంలో విశేష కృషి చేసిన నాటక కళాకారులకు సన్మానాలు, సత్కారాలు, పురస్కారాలు, బిరుదులు అందజేస్తారు.

# సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి

### చెక్కుల కోసం ఇంటి చుట్టు తిప్పుకున్న ఎంఎల్ఏ.




**జనం వెలుగు, బాల్కొండ:** కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ సంతకాల కోసం ప్రజలను చెప్పులరిగేలా ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి తన ఇంటి తిప్పుకున్నాడని బాల్కొండ నియోజకవర్గపు కాంగ్రెసు పార్టీ ఇంచార్జి సునీల్ రెడ్డి ఆరోపించాడు. బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ లో ప్రజా నిలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. బాల్కొండ ఎంఎల్ఏగా ప్రశాంత్ రెడ్డి గెలుపొందినందుకు కాంగ్రెసు పార్టీ ప్రోటోకాల్ గౌరవం ఇచ్చిందని దానిని ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి కాపాడు కోవడం లేదని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకుండా ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి తన దురహంకారాన్ని ప్రదర్శిస్తు అమాయక ప్రజలకు ఇబ్బందులను కల్పిస్తున్నాడని ఆయన దుయ్యబట్టాడు. ప్రజలకు అందించాల్సిన పథకాలలోను కమీషన్లను తీసుకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీకుందని ఆయన విమర్శించాడు.ప్రజాపాలనలో ప్రజలు స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకుని లబ్ది పొందుతున్నారని బ్రోకర్ వ్యవస్థ పూర్తిగా అంతరించి పోయిందని ఆయన అన్నాడు. చెక్కుల గడువు ముగిసి పోతుందని లబ్ది దారులకు చెక్కులను పంపిణీ చేయాల్సి ఉందని అధికారులు తెల్పినప్పటికి ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి చేసిన నిర్లక్ష్యం వలన 513 చెక్కుల గడువు ముగిసి పోతే సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ముగిసిన చెక్కుల గడువును రెన్యువల్ చేయించడం జరిగిందని ఆయన తెలిపాడు.ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి చెక్కుల పంపిణీని బహిష్కరిస్తున్నట్లు ఒకసారి కలెక్టర్ కు, మరొక సారి ఆర్డీఓలకు పంచాయతి సెక్ర టరీల ద్వారా చెక్కులను పంపిణీ చేయించాలని ఉత్తరాలను వ్రాశాడని ఆయన అన్నాడు. గత ప్రభుత్వ హయాంలో సుమారు 6000 రుపాయలు గల ఇసుక ధరను సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి 2300 నుండి 3300 రుపాయల మధ్యలో ఇసుకను అందించి సామాన్యులకు అండగా ఉంటున్నామని ఆయన తెలిపాడు.వేల్పూర్ మండలంలోని మీనాపూర్, పడగల్, అంక్సాపూర్ గ్రామాలకు 2500 రుపాయలలోపే ఇసుకను అందిస్తున్నామని, గతంలో 6000 రుపాయల పై చిలుకు ధరకు ఇసుకను బిఆర్ఎస్ పార్టీ నాయకులు విక్రయించి ప్రజలను నిలువు దోపిడి చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## బిఆర్ఎస్ లో చేరిన మాజి సర్పంచులు



**జనం వెలుగు, బాల్కొండ:** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని సోన్ పేట్ గ్రామ మాజి సర్పంచు గోలి ప్రకాష్, దూదిగాం మాజి సర్పంచు పసుల శ్రీనివాస్ లు బాల్కొండ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికలలో స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయామని, కాంగ్రెసు ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు అనేక మోసపూరిత హామీలనిచ్చి ప్రజలను నమ్మించి మోస పుచ్చి అధికారాన్ని కాంగ్రెసు కైవసం చేసుకుందని బాల్కొండ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి దుయ్యబట్టాడు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెసు ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించాడు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మాజి ఎంపిపి కమలాకర్,మాజి ఎంపిటిసి సభ్యుడు దేవేందర్, బాబా, మాజి సర్పంచులు నాగుల నర్సయ్య, రాజారెడ్డి,గంగారెడ్డి, యాదగిరి గౌడు తదితరులు పాల్గొన్నారు.

## నమ్మక ద్రోహి పోచారం

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజి ఎంఎల్ఏ జీవన్ రెడ్డి.



**జనం వెలుగు, ఆర్మూర్:** బాన్సువాడ ఎంఎల్ఏ పోచారం శ్రీనివాసరెడ్డి నమ్మక ద్రోహి ద్రోహి వెన్ను పోటు దారుడని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అ ధ్యక్షుడు ఆర్మూర్ మాజి ఎంఎల్ఏ జీవన్ రెడ్డి ఆరోపించాడు. బాన్సువాడలోని భారత్ గార్డెన్స్ లో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సన్నాహక సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించాడు. తెలంగాణాలోని పల్లెలన్ని ఈ నెల 27 న ఓరుగల్లు బాటపట్టాలని ఆయన ప్రజలను కోరాడు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్క గ్యారంటీని కాంగ్రెసు అమలు చేయలేక పోయిందని ఆయన విమర్శించాడు. రుణమాఫీ, రైతు భరోసా,పింఛన్ల పెంపు,కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం తదితర పథకాలను కాంగ్రెసు ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన దుయ్యబట్టాడు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ పగలగొట్టిన దొంగలు



**జనం వెలుగు, బాల్కొండ:-** బాల్కొండ మండలంలోని వన్నెల్ బి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున ఆలయ తలుపులు, హుండీ పగులుగొట్టి గుర్తు తెలియని దొంగలు దొంగలించ చుకు పోయారు. దొంగలు లోపలికి ప్రవేశించి ముందుగా సీసీ కెమెరాలను పగలగొట్టి, హుండీ తాళం పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను దొంగలు ఎత్తుకొని పారిపోయారు. వన్నెల్ గ్రామంలో రహదారిపై ఉన్న ఆలయంలో దొంగలు పడడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. పోలీస్ అధికారులు సీసీ కెమెరాలను పరిశీలించి దొంగలను పట్టు కోవాలని ప్రజలు పోలీసులను కోరుతున్నారు. గత 15 రోజుల క్రితమే ఒక దుకాణ సముదాయం లో దొంగలు పడగ పోలీసు పట్టు కోవడం జరిగింది పాఠకులకు విదితమే. అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీని పగుల గొట్టి సొత్తును ఎత్తుకు పోయిన దొంగలను పోలీసులు సవాల్ గా తీసుకొని దొంగతనాన్ని చేదించాలని స్థానికులు కోరుతున్నారు.